# తాతయ్య

మధ్యాహ్నం మూడుగంటలైంది. ఇంట్లోకి అడుగు పెడుతూ చెమట తుడుచుకున్నారు శ్రీనివాసరావుగారు.

ఉన్న రెండు మంచాల మీదా పెద్దకొడుకూ, పెద్దకోడలూ పడుకున్నారు. పాపం! అమెరికలో ఇంతగా ఎండలుండవుట! ఈ ఎండల్లో వేగిపోతున్నారు.

చిన్నకొడుకూ, చిన్నకోడలూ నేలమీద చాపలు పరుచుకు నిద్రపోతున్నారు. చిన్నకొడుకు 'తీవ్రవాది'. ఎప్పుడూ తీవ్రంగా వాదిస్తూ ఉంటాడు. చిన్నప్పట్నించీ, శ్రీనివాసరావుగారు ఔనన్నదల్లా కాదంటూ ఉండేవాడు. ఏ ఎండకా గొడుగు పట్టడం ఇష్టంలేనివాడు. అందుకే చిన్న జీతగాడిగానే ఉండిపోయాడు. కట్నం నయాపైసా తెచ్చుకున్నాడు కాదు. ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు.

పెదకొడుకు ఎప్పుడూ ఎక్కువగా మాట్లాడేవాడు కాదు. ఆయన ఔనన్నది అనవసరంగా కాదనేవాడు కాదు. తనకి 'అవసరంలేని' విషయాల్ని ఎప్పుడూ పట్టించుకోలేదు. కావాలనుకున్నదల్లా ఏదో విధంగా సాధించుకొనేవాడు. ఎక్కడెక్కడో తిరిగి రకరకాల స్నేహాలు పెంచుకునేవాడు. ముఖ్యంగా డబ్బు, పలుకుబడీ ఉన్న మావగార్ని సంపాయించుకున్నాడు. బియ్యే (ఎకనమిక్సు) థర్డ్ క్లాసులో పాసైనప్పటికీ అమెరికా వెళ్ళిపోయాడు.

పెళ్ళై అయిదేళ్ళయాక మళ్ళీ కనిపించాడు... ఏముంది. కళ్ళు మూసి తెరిచేసరికి మళ్ళీ వెళ్ళిపోతాడు!

(వెళ్ళిపోతాడనే విచారంలో కూడా మళ్ళీ తన మంచం మీద తను పడుకోవచ్చుననే ఆలోచన... వొస్తున్న ఆ ఆలోచనని పూర్తిగా రానియ్యకుండా అణిచేసుకున్నాడాయన.)

నేలమీద పడుకున్న వాళ్ళని దాటుకుంటూ, మంచాలకి తగలకుండా వంటింటి గుమ్మం దాటి, పెరటి గుమ్మం దగ్గర నిలబడిపోయి పెరట్లోకి తొంగి చూశారు, శ్రీనివాసరావుగారు.


పిల్లలిద్దరూ పెరట్లో ఆడుకుంటున్నారు. పెద్దవాడి చిన్నకొడుకు భాస్కరం, చిన్నవాడి కొడుకు సూరిగాడూ...ఇద్దరూ దాదాపు సమవయస్కులు. భాస్కరం ఎనిమిదేళ్ళవాడూ, సూరిగాడు ఏడేళ్ళవాడూ!

పెద్దవాడి పెద్దకొడుకు 'గొప్ప తాతగారింటి' దగ్గర ఉండిపోయాడు.

"నేనూ, మా నాన్నగారూ ఎంత చెప్పినా విన్నాడు కాదు. నాన్నగారి ఏర్‌కండిషన్డ్ గది విడిచి రావడం లేదు వాడు... ఈ ఎండలకి భయపడి పోతున్నాడు" అంది పెద్దకోడలు

"పోనీండి వదినా! మీరేనా ఈ ఎం
అనే దరిద్రానికే భయపడిపోకుండా వచ్చార
అదెంత కాదు!" అన్నాడు చిన్నవాడు.

'నీకోసం వొచ్చేరేంటి వెధవా? నాకోస
వచ్చేరు.' అనుకున్నారు శ్రీనివాసరావుగా
మనసులోనే. పెద్ద మనవడు గొప్ప తా
గారింటి దగ్గరుండి పోవడం ఆయన మ




మరువాడ రాజేశ్వరరావు

# పైనాపిల్ పులావు



## వంటలు

**కావలసిన వస్తువులు :** పైనాపిల్ (అనాస పనస పండు) 1, పులావు బియ్యం 2 కప్పులు, ఉల్లిపాయలు (పెద్దవి) 4 జీడిపప్పు 100 గ్రా, కిస్‌మిస్ 25 గ్రా, బ్రెడ్ 1 (చిన్నది), అల్లం చిన్నముక్క, మిరపకాయలు 6, లవంగాలు 2, వెల్లుల్లి 4, కొత్తిమిర కొంచెం, కరివేపాకు కొంచెం, పులావు ఆకు 1, దాల్చినచెక్క కొంచెం, యాలకలు 2, కారంగుండ ఒక చెంచా, పసుపు చిటికెడు, గరంమసాలా పొడి రెండు చెంచాలు, ఉప్పు తగినంత, నూనె తగినంత (లేక నెయ్యి).

**తయారుచేయు విధానము :** ముందుగా పైనాపిల్, బ్రెడ్ చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఉల్లిపాయలు ముక్కలుగా తరుక్కుని, సగం ఉల్లిపాయ ముక్కలు, మిరపకాయలు, అల్లం, వెల్లుల్లి, గరం మసాలా పొడివేసి రుబ్బుకోవాలి. బియ్యం కడిగి వేరుగా ఉంచుకోవాలి. మిగతా ఉల్లిపాయలు నూనెలో ఎర్రగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు వేగేకా, యాలకులు, లవంగాలు, దాల్చినచెక్క పులావు ఆకు వేసి కాసేపు ఉంచి పొయ్యిమీంచి తీసి ఉంచుకోవాలి. ఈ వేగిన ఉల్లి, యాలకులు, లవంగాలు, మొ. మిశ్రమానికి నీటిలో నానిన బియ్యం, పసుపు, కారంగుండ వేసి బాగా వేగనివ్వాలి. తరువాత ఈ మిశ్రమాన్ని కుక్కర్‌లో ఉడికించాలి. తరువాత వేరే పాత్రలో కొంచెం నూనెవేసి బ్రెడ్ ముక్కలు ఎర్రగా వేగనివ్వాలి. తరవాత జీడిపప్పు వేసి ఎర్రగా వేగనివ్వాలి. ఈ బ్రెడ్, జీడిపప్పు మిశ్రమానికి పైనాపిల్ ముక్కలు కలిపి కాసేపు వేయించాలి. తరవాత రుబ్బి ఉంచుకున్న గరంమసాలా ముద్ద వేసి కలిపి బాగా వేగనివ్వాలి బాగా ముద్దగా అయ్యాక కిస్‌మిస్ వేసి, అన్నం వేసి బాగా కలిపి, సన్నసెగ మీద కాసేపు ఉంచాలి.

పి. శోభ

---

సుకి కొంచెం కష్టంగానే తోచినా, 'ఎండలు మండిపోతున్నాయి' అని సమాధాన పడ్డాడు.

చిన్నకొడుకు ఫేన్ కొన్నాడు కాని, ఏర్ కండిషనర్ కొనే స్తోమత లేదు. "పెద్దవాడికున్న తెలివి తేటలు వాడికి లేవు" అనుకుంటూ ఉంటాడాయన, తరుచుగా.

"నాకూ తెలివి తేటలుండి నేనూ అమెరికా వెళిపోతే నువ్వెక్కడుండువు నాన్నా ?" అంటాడు చిన్నవాడు అప్పుడప్పుడు.

"అవును. నువ్వు అమెరికా వెళ్లడం మానేసి నన్ను ఉద్ధరిస్తున్నావు" – ధుమ ధుమ లాడుతూ కసురుకుంటాడాయన.

పెరట్లోకి మరోసారి తొంగిచూసారు శ్రీనివాసరావుగారు. పిల్లలు క్రికెట్ ఆడుకుంటున్నారు. భాస్కరం బంతి విసురుతుంటే, సూరిగాడు బేటింగ్ చేస్తున్నాడు. సూరిగాడికి తను కనపడడు. భాస్కరానికి కనిపిస్తాడు. భాస్కరం దృష్టిని ఆకర్షించాలని చెయ్యి ఊపేరాయన. వాడు చూడ లేదు.

అమెరికా నించి వచ్చినా, సూరిగాడితో వెంటనే దోస్తీ కలిపేసేడు భాస్కరం. అమ్మ దగ్గర మంచంమీద కాకుండా సూరిగాడితో చాపమీద పడుకుంటానంటాడు. రోజూ వాడికి, వాళమ్మకీ అదో పేచీ !

## తాతయ్యా

"ఏం ఖర్మ బాబూ" అంటూ మొగుడి వేపు కోపంగా చూస్తుంది.

భాస్కరానికి నచ్చచెప్పడానికి శ్రీనివాసరావుగారు శాయశక్తులా ప్రయత్నిస్తారు. వాడు వినడు.

శ్రీనివాసరావుగారికి ఏం చెయ్యాలో తోచలేదు. భాస్కరాన్ని గట్టిగా పిలుస్తే వాడితో పాటు సూరిగాడు కూడా వచ్చేస్తాడు వంటింట్లో నించుని పెరట్లోకి మెడచాచి తొంగి చూస్తూ, భాస్కరం దృష్టిని ఆకర్షించాలని ఆరాటంగా ప్రయత్నిస్తున్నారు.

కొంతసేపటికి బంతిఎగిరొచ్చి వంటింటి దగ్గరగా పడింది. బంతి తీసుకోడానికి పరిగెట్టుకొచ్చాడు భాస్కరం.

"భాస్కరా!... ఇదిగో, ఇందా!" రహస్యం చెప్తున్నట్టు, గుసగుసలాడుతూ పిలిచారు శ్రీనివాసరావుగారు.

భాస్కరం బంతి తీసుకుని, "ఏంటి తాతయ్యా?" అంటూ వచ్చాడు.

"అరవకు" అంటూ, భాస్కరం చేతిలో ఒక 'కేడ్‌బరి చాక్‌లెట్' పెట్టి, "నువ్విక్కడివే తిను! ఇక్కడే తినేసి వెళ్లు..." అన్నారు శ్రీనివాసరావుగారు, గుసగుసలాడుతూనే!

చాక్‌లెట్ తీసుకుని, శ్రీనివాసరావుగారి వేపు అదోలాగ చూసి పారిపోయాడు భాస్కరం.

పారిపోతున్న భాస్కరం వెనక "ఒరే, ఒరే!" అని పిలుస్తూ, వంటింట్లో దివ రిదో అరికిడి విని అటు చూసారు శ్రీనివాసరావుగారు.

అప్పుడే నిద్రలేచి వంటింట్లో కొచ్చిన చిన్న కోడలు జరిగిందంతా చూసింది.

తలొంచుకుని ఆవిడవేపు కోపంగా చూస్తూ, పెద్ద పెద్ద అంగలేసుకుంటూ ఆవిడ్ని దాటి వంటింట్లోంచి వెళిపోయారాయన.

పెరట్లోకి అడుగు పెట్టిన చిన్న కోడలికి కనిపించిన దృశ్యం...

చాక్లెట్‌ని విరిచి సూరిగాడికి ఒక్క ముక్క యిస్తూ, "తాత తెచ్చాడురా!" అంటున్నాడు భాస్కర్ అలవాటు లేని తెలుగులో.

'డు' అనకూడదు, 'రు' అనాలి!' అంటున్నాడు సూరిగాడు చాక్లెట్ నవుల్తూ!

అది విన్న చిన్నకోడలికి ముందు నవ్వొచ్చింది. తరవాత తరాల గురించీ, అంతరాల గురించీ ఏదో గంభీరమైన ఆలోచన లొచ్చి, మావగారి తరం 'విషం' తన పిల్లల తరం మీద 'విరిగిపోయింది' అనిపించి, ఆవిడ మొహం ఆశగా వెలిగింది.